# నీలగిరి ఎక్స్‌ప్రెస్

తెలుగు దిన పత్రిక

సంచిక : 306 | సంపుటి : 2 | తెలంగాణ ఆంధ్రప్రదేశ్ | సోమవారం | 16-12-2024 | వెల : .రూ. 5.00



## విలేకరులు కావలెను

తెలంగాణ & ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో (నీలగిరి ఎక్స్ ప్రెస్):
& చైతన్య గళం ఛానల్ లో పని చేయుటకు
- బ్యూరో ఇన్చార్జ్ లు
- జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు
- RC ఇన్చార్జ్ లు
- మండల రిపోర్టర్ లు
- క్రైమ్ రిపోర్టర్ లు

-జిల్లాల వారిగా ఆడ్ ఇన్చార్జ్ లు కావలెను. వివరాలకు మా WHATS APP నంబర్:- 9705770909 సంప్రదించండి.




## దేశ సమగ్రత, సమైక్యతకు పటేల్ కృషి

- సీఎం రేవంత్‌రెడ్డి
- సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి సీఎం రేవంత్‌రెడ్డి పుష్పాంజలి

డిసెంబరు 15 (నీలగిరి ఎక్స్‌ప్రెస్) ,హైదరాబాద్
దేశ సమగ్రత, సమైక్యతకు సర్దార్ పటేల్ కృషి చేశారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు.భారత తొలి ఉపప్రధాని సర్దార్ వల్లభారు పటేల్ వర్ధంతి -మిగతా 2 లో




# జమిలి వాయిదా

## అనూహ్యంగా జాబితా నుంచి తొలగింపు

- లోక్‌సభలో చర్చపై మొన్న ప్రకటన నిన్న విరమణ
- అనూహ్యంగా జాబితా నుంచి తొలగింపు
- ఫైనాన్స్ బిల్లులకు ప్రధాన్యం ఇవ్వాలని యోజన
- కేంద్ర వ్యూహంపై ఆరాధిస్తున్న ప్రతిపక్షాలు..
- 20 న ముగియనున్న శీతాకాల సమావేశాలు
- ఆచితూచి అడుగులేస్తున్న మోడీ సర్కార్

న్యూఢిల్లీ డిసెంబరు 15 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)
జమిలీ ఎన్నికలకు సంబంధించి లోక్‌సభలో సోమవారం రెండు బిల్లులు ప్రవేశపెట్టాలని నిర్ణయించిన నరేంద్ర మోడీ ప్రభుత్వం గంటల వ్యవధిలోనే వెనక్కి తగ్గింది. ఈ వారం చివరలో ఈ బిల్లులు సభ ముందుకు వచ్చే -మిగతా 2 లో



## గ్రూప్ -2 పరీక్షలు ప్రశాంతం

- పేపర్-1లో 46.75, పేపర్-2లో 46.30 శాతం హాజరు
- వికారాబాద్ పరీక్షా కేంద్రంలో సెల్‌ఫోన్‌తో చిక్కిన అభ్యర్థి

హైదరాబాద్
తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ రాష్ట్ర వ్యాప్తంగా 33 జిల్లాల్లో నిర్వహించిన గ్రూప్-2 పరీక్షలు ప్రశాంతగా ముగిశాయని టీజీపీఎస్సీ కార్యదర్శి నవీన్ నికోలస్ ఒక ప్రకటనలో తెలిపారు. -మిగతా 2 లో




## అమరజీవిస్ఫూర్తితో సుపరిపాలన

- పొట్టి శ్రీరాములు పేరుతో తెలుగు విశ్వవిద్యాలయం
- సిఎం చంద్రబాబు నాయుడు

అమరావతి డిసెంబరు 15 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)
అమరజీవి పొట్టి శ్రీరాములు స్ఫూర్తితో రాష్ట్రంలో సుపరిపాలన అందిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అన్నారు. అమరజీవి పొట్టి శ్రీరాములు ఆత్మార్పణ దినం కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ఐ అండ్‌పిఆర్ శాఖ మంత్రి కొలుసు పార్ధసారధి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో తొలుత పొట్టి శ్రీరాములు, సర్ధార్ వల్లబారు పటేల్ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటాలకు సిఎం చంద్రబాబునాయుడు, -మిగతా 2 లో



## తిరోగమనం వైపు తెలంగాణ

- బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

హైదరాబాద్‌డిసెంబరు 15 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)
కాంగ్రెస్ పాలనలో తెలంగాణ అన్ని రంగాల్లో తిరోగమనం వైపు పయనిస్తోందని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎక్స్‌లో విమర్శించారు. పదేండ్లపాటు కేసీఆర్ పాలనలో అద్భుతంగా పురోగమించిన -మిగతా 2 లో


## కేసీఆర్ పదేండ్ల అప్పులపై

# చర్చకు సిద్ధమా..?



- భూమిలేని పేదలకు రూ.12వేలు
- ఏడాదికి రెండు విడతలుగా అమలు..
- డిసెంబర్ 28న రూ.6వేలు జమ
- జిల్లాలను అనుసంధానిస్తూ రీజినల్ రింగ్ రోడ్డు
- ఉపముఖ్యమంత్రి, మల్లు భట్టి విక్రమార్క

డిసెంబరు 15 (నీలగిరి ఎక్స్‌ప్రెస్) ఖమ్మం
భూమిలేని వ్యవసాయ కూలీలకు ఇస్తామన్న రూ.12వేల హామీని ఈనెల 28వ తేదీ నుంచి అమలు చేస్తామని ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధనవనరుల శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క ప్రకటించారు. ఏడాదికి రెండు విడతలుగా ఈ నగదును జమ చేస్తామని తెలిపారు. సంక్రాంతి నుంచి రైతుభరోసా డబ్బులు కూడా ఇస్తామని పునరుద్ఘాటించారు. ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో భట్టి -మిగతా 2 లో



## సిరియాపై ఆంక్షలను ఉపసంహరించండి

ఐరాసలో ప్రత్యేక రాయబారి విజ్ఞప్తి

డమాస్కస్
తమ దేశంపై విధించిన ఆంక్షలను ఉపసంహరించుకోవాలని పాశ్చాత్య దేశాలకు ఐరాసలో సిరియా ప్రత్యేక రాయబారి గీర్ ఫెడర్సెన్ ఆదివారం విజ్ఞప్తి చేశారు. దేశంలో బషర్ అసాద్ పాలన ముగిసిన నేపథ్యంలో -మిగతా 2 లో

## నేటి నుంచి మళ్లీ అసెంబ్లీ

- వారంరోజులు కొనసాగే అవకాశం
- నేడు బీఏసీలో నిర్ణయం
- మధ్యాహ్నం 2 గంటలకు క్యాబినెట్

హైదరాబాద్
అసెంబ్లీ సమావేశాలు మళ్లీ సోమవారం నుంచి ప్రారంభం కానున్నాయి. ఈనెల 9న అసెంబ్లీ సమావేశాల్ని ప్రభుత్వం లాంఛనంగా ప్రారంభించిన విషయం తెలిసిందే. ఆరోజు కొన్ని బిల్లుల్ని -మిగతా 2 లో



# జమిలి వాయిదా

(మొదటి తరువాయి)

అవకాశం ఉన్నదని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. ఇతర కార్యక్రమాలు చేపట్టడానికి ముందు గ్రాంట్లకు సంబంధించిన తొలి అనుబంధ డిమాండ్లకు సభ ఆమోదం పొందాలని ప్రభుత్వం భావిస్తోందని, అందుకే ఈ నిర్ణయం తీసుకున్నదని ఆ వర్గాలు వివరించాయి. ఈ నెల 20న పార్లమెంట్ శీతాకాల సమావేశాలు ముగుస్తాయి. లోక్‌సభకు, రాష్ట్రాల శాసనసభలకు ఒకేసారి ఎన్నికలు నిర్వహించాలన్న ప్రతిపాదనను అనేక ప్రతిపక్ష పార్టీలు వ్యతిరేకిస్తున్న సంగతి తెలిసిందే. బిల్లులను ప్రవేశపెట్టే దశలోనే తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేయాలని ఆ పార్టీలు యోచిస్తున్నాయి. సోమవారం చేపట్టబోయే సభా కార్యక్రమాలను లోక్‌సభ వెబ్‌సైటులో ప్రచురించారు. దీని ప్రకారం మధ్యాహ్నం 12 గంటల తర్వాత న్యాయ శాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ 129వ రాజ్యాంగ సవరణ బిల్లును, కేంద్ర పాలిత ప్రాంతాల చట్టాల (సవరణ) బిల్లును సభలో ప్రవేశపెట్టాల్సి ఉంది. జమిలీ ఎన్నికల నిర్వహణకు వీలుగా ఈ రెండు



బిల్లులను రూపొందించారు. అయితే ఆశ్చర్యకరంగా కొన్ని గంటల వ్యవధిలోనే ప్రభుత్వం తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకుంది. దిగువ సభ వెబ్‌సైటులో సవరించిన సభా కార్యక్రమాలను పోస్ట్ చేశారు. తొలుత ప్రచురించిన కార్యకలాపాల జాబితా ఉండి ఈ రెండు బిల్లులను తొలగించారు. బిల్లులను ముందుగా సభలో ప్రవేశపెట్టి, ఆ తర్వాత సంయుక్త పార్లమెంటరీ కమిటీ పరిశీలనకు పంపుతారని తొలుత వార్తలు వచ్చాయి. సభలో చేపట్టే కార్యక్రమాల నుండి ఈ రెండు బిల్లులను తొలగించినప్పటికీ నిబంధనల ప్రకారం అనుబంధ జాబితా ద్వారా వాటిని ప్రభుత్వం సోమవారం సభలో ప్రవేశపెట్టవచ్చు.

# అమరజీవి స్ఫూర్తితో సుపరిపాలన

(మొదటి తరువాయి)

డిప్యూటీ సిఎం పవన్‌కల్యాణ్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా "ఆత్మార్పణం" పుస్తకాన్ని వారు ఆవిష్కరించారు. అనంతరం చంద్రబాబు మాట్లాడుతూ సుస్థిర ప్రభుత్వంతోనే నిరంతర సంక్షేమం, అభివృద్ధి సాధ్యమౌతుందని చెప్పారు. తెలుగు ప్రజలు గర్వంగా చెప్పుకునే వ్యక్తి పొట్టి శ్రీరాములు అని అన్నారు. చాలా కొద్ది మందే జాతికోసం ఆలోచిస్తారని, ఇదే కోవలో తెలుగుజాతి కోసం ఆలోచించి ప్రత్యేక ఆంధ్రరాష్ట్రాన్ని సాధించిన వ్యక్తి పొట్టి శ్రీరాములు అని చెప్పారు. సంకల్పసిద్ధి కోసం త్యాగం చేసిన ఏకైక నాయకుడని ఆయన నివాళులర్పించారు. త్వరలోనే రాష్ట్రంలో పొట్టి శ్రీరాములు పేరుతో తెలుగు విశ్వవిద్యాలయం ఏర్పాటు చేస్తామన్నారు. అమరజీవి పుట్టిన ఊరితో పాటు అమరావతిలో స్మారకాన్ని అభివృద్ధి చేస్తామని




సిఎం ప్రకటించారు. పొట్టి శ్రీరాములు 125వ జయంతి కార్యక్రమాలు ఘనంగా నిర్వహిస్తా మన్నారు. ఇటువంటి ఎందరో మహనీయుల స్ఫూర్తితోనే 'స్వర్ణాంధ్ర విజన్ -2047' తీసుకొచ్చామని చెప్పారు. డిప్యూటీ సిఎం పవన్‌కల్యాణ్ మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు ఆంధ్ర జాతికి నాయకుడన్నారు. రాష్ట్ర సాధన కోసం ఆమరణ నిరాహార దీక్ష చేసి ఆత్మార్పణ గావించిన అమరజీవి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు పి. నారాయణ, కింజరాపు అచ్చెన్నాయుడు, కొలుసు పార్థసారథి, విజయవాడ ఎంపి కేశినేని చిన్ని, ప్రభుత్వ విప్ బోండా ఉమా మహేశ్వరరావు, ఎమ్మెల్యేలు యార్లగడ్డ వెంకటరావు, శ్రీరాం రాజగోపాల్ ఉన్నతాధికారులు పాల్గొన్నారు. సభ అనంతరం పొట్టి శ్రీరాములు కుటుంబ సభ్యులను శాలువాలు, మెమొంటోలతో సన్మానించారు.

# కేసీఆర్ పదేండ్ల అప్పులపై చర్చకు సిద్ధమా..?

(మొదటి తరువాయి)

మాట్లాడారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఇప్పటి వరకు వ్యవసాయానికి నేరుగా రూ.50,953 కోట్లు ఖర్చు చేసిందన్నారు. పదేండ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ఒరగబెట్టిందేమీ లేదని తెలిపారు. ఉన్నది లేనట్టు.. లేనిది ఉన్నట్టు భ్రమలు కల్పించి ప్రజలను మోసం చేసిందన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై బీఆర్ఎస్ తప్పుడు ప్రచారం చేస్తోందన్నారు. అప్పులపై ప్రజలను పక్కదోవ పట్టిస్తోందని, బీఆర్ఎస్ పదేండ్ల పాలనలో చేసిన అప్పులపై తమ దగ్గర పక్కా లెక్కలు ఉన్నాయని స్పష్టంచేశారు.

**కేసీఆర్ పదేండ్లలో చేసిన అప్పులపై చర్చకు సిద్ధమా..?**

కేసీఆర్ బీఆర్ఎస్ పదేండ్ల పాలనలో చేసిన అప్పులపై చర్చకు సిద్ధమా.. అని భట్టి ప్రశ్నించారు. రాష్ట్రప్రభుత్వం బ్యాంకులకు 2014 నాటికి చెల్లించాల్సిన అప్పు రూ.6,400 కోట్లు ఉండగా, పదేండ్లలో ఆ అప్పుల వల్ల ఏడాదికి రూ.66,782 కోట్లు వడ్డీ చెల్లించాల్సిన దుస్థితికి కేసీఆర్ ప్రభుత్వం తీసుకెళ్లిందన్నారు. బీఆర్ఎస్ పాలనలో చేసిన అప్పులకు తాము వడ్డీలు కడుతున్నామని తెలిపారు. కాంగ్రెస్ ఇప్పటివరకు రూ.54వేల కోట్ల అప్పులు చేసిందని తెలిపారు. ఈ లెక్కలపై అసెంబ్లీలో చర్చించేందుకు సిద్ధంగా ఉన్నామని చెప్పారు. పదేండ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్.. నీటిపారుదల,



ఆర్అండ్‌బీ, పంచాయతీరాజ్, ఆస్పత్రులు, ఉద్యోగుల జీపీఎఫ్, ఫీజు రీయింబర్స్‌మెంట్, మధ్యాహ్న భోజనం తదితర శాఖలకు రూ.40,154 కోట్లు బకాయిలు పడిందన్నారు. పదేండ్లలో ప్రత్యక్ష, పరోక్షంగా బీఆర్ఎస్ ప్రభుత్వం రూ.7,11,911 కోట్లు అప్పులు చేసి ప్రజలపై భారం మోపిందన్నారు. బీఆర్ఎస్ చేసిన అప్పులు ఆ పార్టీ నేతలు తినడానికైతే.. కాంగ్రెస్ చేసిన అప్పులు ఆ వడ్డీలు కట్టడానికి అని స్పష్టం చేశారు. పది నెలల్లో రూ.66,722 కోట్ల అప్పులు కట్టామన్నారు.

ఇచ్చిన మాట ప్రకారం సన్నవడ్లు క్వింటాకు రూ.500 బోనస్ ఇస్తున్నామని తెలిపారు. ఈ బోనస్ ద్వారా ప్రతి ఎకరాకు రూ.10నుంచి రూ.15వేల వరకు రైతులు లబ్ధి పొందుతున్నారని చెప్పారు. ప్రజా ప్రభుత్వం రైతు పక్షపాతిగా పనిచేస్తుందన్నారు. రూ.21వేల కోట్ల రుణమాఫీ ఒక్క ఏడాదిలోనే చేశామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా హాస్టల్ విద్యార్థులకు కామన్ మెనూ అమలు చేస్తున్నట్టు చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా పరిశ్రమల విస్తరణ కోసం కొత్తగూడెం, రామగుండం, ఆదిలాబాద్, వరంగల్ ప్రాంతాల్లో విమానాశ్రయాలను ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్టు తెలిపారు. రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌కు తలమానికంగా మూసీని అభివృద్ధి చేయడానికి మూసీ పునరుజ్జీవ కార్యక్రమం చేపట్టామన్నారు. అలాగే, అన్ని జిల్లాలనూ కలుపుతూ రీజనల్ రింగ్‌రోడ్డు ఏర్పాటు చేస్తామన్నారు. ఔటర్ రింగ్‌రోడ్డు, రీజనల్ రింగ్‌రోడ్డు మధ్య ఇండిస్టియల్, హౌసింగ్ క్లస్టర్లు ఏర్పాటు చేసి భవిష్యత్తు త

# సిరియాపై ఆంక్షలను ఉపసంహరించండి

‘ (మొదటి తరువాయి)

ఆంక్షలను అతి త్వరలోనే ఎత్తివేస్తారని కోరుకుంటున్నాం. తద్వారా సిరియా నిర్మాణాన్ని చేపట్టగలం' అని ఆదివారం ఇక్కడ జరిగిన విలేకరుల సమావేశంలో గీర్ ఫెడర్సెన్ తెలిపారు. అస్సాద్ ప్రభుత్వం నేలకూలిన తరువాత ఏర్పాటైన తాత్కాలిక ప్రభుత్వంతో సమావేశం కోసం డమాస్కస్‌కు గీర్ ఫెడర్సెన్ వచ్చారు. తొలిసారిగా స్వదేశం వచ్చిన నేపథ్యంలో గీర్ ఫెడర్సెన్ విలేకరులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. తమదేశస్థులంతా రాజకీయంగా ఐక్యంగా ఉండి అభివృద్ధిలో పంచుకుంటారని చెప్పారు. అలాగే యుద్ధ సమయంలో జరిగిన నేరాల్లో బాధితులకు న్యాయం, జవాబుదారీతనం ఉండాలని పిలుపునిచ్చారు. సిరియాకు మానవతావాద సహాయాన్ని వేగవంతం చేయాలని అంతర్జాతీయ సమాజాన్ని కోరారు. అంతర్యుద్ధం, తిరుగుబాటు వంటి కారణాలతో 2011 నుంచి సిరియాపై అమెరికా, యూరోపియన్ యూనియన్, ఇతర దేశాలు కఠినమైన ఆంక్షలను అమలు చేస్తున్నాయి.

# దేశ సమగ్రత, సమైక్యతకు పటేల్ కృషి

(మొదటి తరువాయి)

సందర్భంగా ఆదివారం జూబ్లీహిల్స్‌లోని నివాసంలో ఆయన చిత్రపటానికి సీఎం రేవంత్‌రెడ్డి పుష్పాంజలి ఘటించారు. పటేల్‌కు నివాళులు అర్పించిన వారిలో మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కొండా సురేఖ, మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి, సీఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి ఉన్నారు.

# గ్రూప్ -2 పరీక్షలు ప్రశాంతం

(మొదటి తరువాయి)

పేపర్-1లో జనరల్ స్టడీస్, ఎబిలిటీస్, పేపర్-2లో చరిత్ర, రాజకీయాలు, సమాజం పాఠ్యాంశాలు ఉన్నాయని పేర్కొన్నారు. మొత్తం 5,51,855 మంది పరీక్షకు ధరఖాస్తు చేసుకోగా తొలి రోజు నిర్వహించిన పేపర్-1లో 2,57,981 మంది, పేపర్-2లో 2,55,490 అభ్యర్థులు పరీక్షలకు హాజరయ్యారని తెలిపారు. కాగా పేపర్-1లో 46.75, పేపర్-2లో 46.30 శాతం హాజరు నమోదైందని పేర్కొన్నారు. కాగా వికారాబాద్ పరీక్షా కేంద్రంలో సెల్‌ఫోన్‌తో అభ్యర్థి చిక్కాడు.

# తిరోగమనం వైపు తెలంగాణ

(మొదటి తరువాయి)

రాష్ట్రం.. నేడు అవినీతి, అసమర్థ పాలనతో అభివృద్ధిలో వెనకబడుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్ర ఆర్థిక అభివృద్ధికి రవాణా శాఖ ఆదాయాన్ని ఒక ప్రధాన సూచీ అని కేటీఆర్ పేర్కొన్నారు. "ప్రజల ఆర్థిక పరిస్థితులు బాగుంటే బైకులు, కార్లే కాదు ఇతర భారీ వాహనాల అమ్మకాలు జరుగుతాయి. వాహనాల రిజిస్ట్రేషన్లు వృద్ధిని చూపిస్తాయి. కానీ తెలంగాణలో రిజిస్ట్రేషన్లు తగ్గి ఆదాయానికి గండిపడుతోంది. పొరుగున ఉన్న ఐదు రాష్ట్రాలు ఈ ఏడాది రవాణాశాఖ ఆదాయంలో 8 నుంచి 32 శాతం వృద్ధి నమోదు చేయగా, తెలంగాణ మాత్రం గతేడాది కంటే తక్కువ వృద్ధి నమోదు చేసింది. పాలన గాలికొదిలేసి.. కక్ష సాధింపు చర్యలకే సమయాన్ని కేటాయించడతో అభివృద్ధిలో రాష్ట్రం వెనకబడుతోంది" అని కేటీఆర్ విమర్శించారు.

# నేటి నుంచి మళ్లీ అసెంబ్లీ

(మొదటి తరువాయి)

అసెంబ్లీ సమావేశాలు మళ్లీ సోమవారం నుంచి ప్రారంభం కానున్నాయి. ఈనెల 9న అసెంబ్లీ సమావేశాల్ని ప్రభుత్వం లాంఛనంగా ప్రారంభించిన విషయం తెలిసిందే. ఆరోజు కొన్ని బిల్లుల్ని శాసనసభలో ప్రవేశపెట్టి, సోనియాగాంధీ జన్మదినం సందర్భంగా ఆమెకు ధన్యవాదాలు తెలిపి, సభను ఈనెల 16వ తేదీకి వాయిదా వేసిన విషయం తెలిసిందే. 9వ తేదీనే తెలంగాణ తల్లి విగ్రహాన్ని ముఖ్యమంత్రి ఏ రేవంత్‌రెడ్డి సచివాలయ ప్రాంగణంలో ప్రారంభించారు. ఈ నేపథ్యంలో మళ్లీ వారం తర్వాత శాసనసభ, శాసనమండలి సమావేశాలు ప్రారంభం కానున్నాయి. ఉదయం పది గంటలకు ప్రశ్నోత్తరాలతో సమావేశాలు ప్రారంభమవుతాయని శాసనసభ కార్యదర్శి డాక్టర్ వీ నర్సింహాచార్యులు తెలిపారు. ప్రభుత్వం ఈనెల 9న ఐదు ఆర్డినెన్సుల్ని సభలో ప్రవేశపెట్టింది. వాటిలో 2024 తెలంగాణ జీతాలు, ఫించను చెల్లింపు, అనర్హతల తొలగింపు (సవరణ) ఆర్డినెన్స్, పురపాలక సంఘాల (సవరణ) ఆర్డినెన్స్, హైదరాబాద్ మహానగరపాలక సంస్థ (సవరణ) ఆర్డినెన్స్, వస్తుసేవల పన్ను ఆర్డినెన్స్, పంచాయతీరాజ్ (సవరణ) ఆర్డినెన్సులు ఉన్నాయి. అలాగే ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క 2022-23 ఆర్థిక సంవత్సర తెలంగాణ విద్యుత్ ఆర్థిక సంస్థ 9వ వార్షిక నివేదిక ప్రతిని కూడా సభలో ప్రవేశపెట్టారు. అలాగే సోమవారం జరిగే ప్రశ్నోత్తరాల్లో గ్రామ పంచాయతీల్లో బీటీ రోడ్ల నిర్మాణం, మున్సిపాల్టీల్లో పారిశుధ్య కార్మికుల క్రమబద్ధీకరణ, గ్రామపంచాయతీలు, మండల, జిల్లా పరిషత్‌లకు సంబంధించిన పెండింగ్ బిల్లుల చెల్లింపు, ముదిరెడ్డిపల్లి చెరువులో నీటి కాలుష్యం, నూతన పారిశ్రామిక పార్కుల ఏర్పాటు, పర్యాటకానికి ప్రోత్సాహం, ఉస్మానియా యూనివర్సిటీలో బీఈ విద్యార్థుల డిటెన్షన్, బెల్ట్‌షాపుల మూసివేత, ఐవీఎఫ్ కేంద్రాలు, జీరో ఎన్‌రోల్‌మెంట్ పాఠశాలలపై సభ్యులు అడిగే ప్రశ్నలకు మంత్రులు సమాధానాలు చెప్తారు. అలాగే ఆర్ఓఆర్ సవరణ చట్టంపై కూడా ఈ సమావేశాల్లో బిల్లును ప్రవేశపెట్టే అవకాశాలు ఉన్నాయి. మధ్యాహ్నం 2 గంటలకు సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన క్యాబినెట్ సమావేశం జరగనున్నది.

# ఉద్దేశపూర్వకంగా కొట్టలేదు..

**హైదరాబాద్:** జల్‌పల్లిలోని తన నివాసం వద్ద జరిగిన ఘటనపై నటుడు మోహన్‌బాబు మరోసారి స్పందించారు. తాను ఉద్దేశపూర్వకంగా మీడియా ప్రతినిధిని కొట్టలేదని వివరణ ఇచ్చారు. జర్నలిస్టులకు క్షమాపణలు చెప్పారు. ఆదివారం సాయంత్రం సోమాజిగూడ యశోద ఆస్పత్రికి వెళ్లి..



చికిత్స పొందుతున్న జర్నలిస్టును మోహన్‌బాబు, మంచు విష్ణు పరామర్శించారు. ఈ సందర్భంగా అతని కుటుంబ సభ్యులకు క్షమాపణ చెప్పారు. జల్‌పల్లిలో సినీనటుడు మోహన్‌బాబు నివాసం వద్ద మంగళవారం రాత్రి ఉద్రిక్తత చోటుచేసుకున్న విషయం తెలిసిందే. తెలంగాణ అదనపు డీజీపీని కలిసిన అనంతరం మనోజ్ ..మోహన్‌బాబు నివాసానికి చేరుకోగా సెక్యూరిటీ సిబ్బంది అడ్డుకున్నారు. భద్రతా సిబ్బంది గేట్లు తీయకపోవడంతో మనోజ్ అక్కడి భద్రతా సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తంచేశారు. గేట్లు తోసుకొని లోపలికి దూసుకెళ్లారు. ఆయనతో పాటు అక్కడ ఉన్న మీడియా సిబ్బంది కూడా మోహన్‌బాబు ఇంట్లోకి వెళ్లారు. ఈ ఉద్రిక్తతల నడుమ మోహన్‌బాబు తీవ్ర అసహనానికి గురయ్యారు. అక్కడే ఉన్న మీడియా ప్రతినిధులపై ఆయన ఆగ్రహం వ్యక్తంచేశారు. కొందరు ప్రతినిధులపై ఆయన చేయి చేసుకున్నారు. దీంతో ఆ జర్నలిస్ట్‌కు గాయమైంది.

## ధ్యాన వేడుకులకు విస్తృతంగా ఏర్పాట్లు మహేశ్వర మహా పిరమిడ్







**కడ్తాల్, డిసెంబర్ 15(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
కడ్తాల్ మండలం అన్మాస్ పల్లి కైలాసపురి మహేశ్వర మహా పిరమిడ్లో పత్రీజీ ధ్యాన మహా యాగం నిర్వహించడానికి విస్తృతంగా ఏర్పాట్లు చేసినట్లు ట్రస్ట్ చైర్మన్ కోర్పోలు విజయ భాస్కర్ రెడ్డి, ట్రస్ట్ సభ్యులు శ్రీరామ్ గోపాల్, హనుమంతరాజ్, రాంబాబు, సాంబశివరావు, దామోదర్ రెడ్డి, నిర్మలాదేవి, మాధవి, లక్ష్మి, తెలిపారు. ఈ నెల 21 నుంచి 31 వరకు నిర్వహించే ఉత్సవాలకు హాజరయ్యే ధ్యానులకు పిరమిడ్ నిర్వాహకులు విశాల వసతులు ఏర్పాటు చేస్తున్నారు. వారు మాట్లాడుతూ ఐక్యరాజ్యసమితి ప్రపంచ ప్రజలకు ధ్యానం అవసరమని గుర్తించి డిసెంబర్ 21న, ప్రపంచ ధ్యాన దినోత్సవంగా ప్రకటించడం పట్ల పిరమిడ్ ధ్యానులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ప్రపంచ శాంతికి కాంక్షిస్తూ తలపెట్టిన ఈ అద్భుతమైన కార్యక్రమంలో ప్రజలందరూ పాల్గొనవలసిందిగా వారు కోరారు.

## మహబూబ్నగర్ జిల్లా తైక్వాండో టోర్నమెంట్

**– సీఎం కప్**



**కల్వకుర్తి, డిసెంబరు 15 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
ఈనెల 20, 21 తేదీల్లో కల్వకుర్తి యందు ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా తైక్వాండో టోర్నమెంట్ కం-సెలక్షన్ నిర్వహించబడుతుందని, ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ఒలింపిక్ చీప్ ప్యాట్రన్, తైక్వాండో ప్రెసిడెంట్ మరియు కల్వకుర్తి స్థానిక శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి తెలిపారు. క్రీడా పటుళ్లను ప్రోత్సహిస్తూ వారి ప్రతిభను వెలికి తీయడం లక్ష్యంగా ప్రతి ఏటా ఈ సిఎం కప్పును నిర్వహించడం జరుగుతుందని అన్నారు. గ్రామీణ స్థాయి నుండి మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయిల వరకు ప్రతిభ ఉన్న క్రీడాకారులను వెలికి తీయడానికి ఈ టోర్నమెంట్ ఉపయోగకరమని తెలిపారు. మాస్టర్ ఉమ్మడి జిల్లా ఒలింపిక్ జాయింట్ సెక్రటరీ మరియు స్టేట్ తైక్వాండో సెక్రటరీ బాబులాల్ మాట్లాడుతూ, ఉమ్మడి జిల్లా స్థాయిలో సెలక్షన్ అయిన క్రీడాకారులకు ఈనెల 31, జనవరి 1, 2 తేదీల్లో రాష్ట్రస్థాయి టోర్నమెంట్ నిర్వహించబడుతుందని, ఈ టోర్నమెంట్‌లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు ప్రైజ్ మనీతో పాటు భవిష్యత్తులో మెరుగైన ప్రతిభను కనబరుచుటకు సిఎం కప్పు ద్వారా ఆర్థిక ప్రోత్సాహాన్ని అందిస్తామన్నారు.

## నిజమైనపేదలకే ఇందిరమ్మఇళ్ల

**-మండ్లదేవన్న నాయుడు కాంగ్రెస్ పార్టీనాయకులు**



**వనపర్తి,15 డిసెంబర్ (నీలగిరి ఎక్స్‌ప్రెస్) :**
ఇందిరమ్మ ఇళ్ల నిజమైన పేదలకు నిర్మించి ఇవ్వాలని సర్వే జరుగుతుందని, ఎమ్మెల్యే తుడి మేఘా రెడ్డి ఆదేశాల మేరకుఇందిరమ్మ ఇళ్ల సర్వే వనపర్తి పట్టణంలో 1.వ వార్డ్ రాయి గడ్డ వీధి మరియు నడింగేరి సర్వే పూర్తయిందని లోలిస్టులో పేరు ఉన్నవాళ్లు సర్వే అధికారులకు సహకరించాలనికాంగ్రెస్ నాయకులు మండ్ల దేవన్న నాయుడుప ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం ఏర్పడిన తొలినాళ్లలోనే ప్రజా పాలన కార్యక్రమం ద్వారా పేదల అవసరాలను ప్రభుత్వం గుర్తించిందన్నారు ఇందిరమ్మ ఇళ్ల కోసం 80 లక్షల మంది దరఖాస్తు చేసుకున్నారు అని అప్ ద్వారా వీరిలో అర్హులను ప్రభుత్వం గుర్తిస్తుందని ఆయన అన్నారు.

# గ్రామ భారతీయ ఆధ్వర్యంలో మూలసంత గోఆధారిత రైతులకు ఘనంగా సన్మానం




**వనపర్తి,15 డిసెంబర్ (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
15 డిసెంబర్ 2024 ఆదివారం పావన పౌర్ణమి రోజున మన విశ్వక్సేన గోశాల ప్రాంగణం లో మూలసంతా కార్యక్రమం,ఉమ్మడి పాలమూరు జిల్లాలోని గోవులసంబంధిత పదార్థాలతో ఆర్గానిక్ వ్యవసాయం చేసే రైతులకు ఘనంగా సన్మానించడం జరిగింది. గ్రామ భారతి ఆద్వర్యంలో మూల సంత కార్యక్రమం జరిగిందిఈ కార్యక్రమంలో పౌర్ణమి దిన సందర్భంగా వెంకటేశ్వర కల్యాణం అట్టహాసంగా గోశాల నిర్వాహకులు సౌమిత్రి రామాచార్యులు నిర్వహించారు. గో సేవా విభాగము ఉమ్మడి పాలమూరు , గ్రామ భారతి మరియు శ్రీమతి అంజనీ బాలకృష్ణ ట్రస్ట్ భాగస్వామ్యంతో గోఆధారిత వ్యవసాయం చేస్తున్న రైతులను సన్మానించడం జరిగినది. గో ఆధారిత వ్యవసాయదారుల, గోశాల నిర్వాహకుల సమావేశం లో రైతులు పాల్గొని తమ అనుభవాలను తెలియజేసారు, గ్రామ భారతి మూలం సంత లో సేంద్రియ పంట ఉత్పత్తులైన కూరగాయలు, సరుకులు,మరియు చేనేత, హస్తకళలు, పంచగవ్య ఆయుర్వేద మొదలగు ఉత్పత్తులు అమ్ముటకు స్టాల్స్ పెట్టడం జరిగినది. స్టాళ్లను వనపర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీ కృష్ణయ్య సందర్శించారు. కార్యక్రమంలో గోసేవ విభాగ్ రామారావు , గ్రామ భారతి సూర్య కళ , వందల మంది ప్రకృతి రైతులు, గోశాల నిర్వాహకులు ,250 మంది ప్రజలు పాల్గొన్నారు.తదుపరిఅందరూ కలిసి సేంద్రియ ఆహార పదార్టాలతో చేసిన అన్నప్రసాదం ను స్వీకరించారు. కార్యక్రమంలో క్షేత్ర గోసేవ ప్రముఖ్ ఆకుతోట రామారావు ,పాలమూరు విభాగ్ గోసేవ ప్రముఖ్ ముకుందరెడ్డి ,గ్రామభారతి అధ్యక్షులు సూర్యకళ గారు,అంజనీబాలకృష్ణ ట్రస్ట్ నుండి ఉదయశ్రీ ,సలహాదారులు కరుణాకరన్ గౌడ్ ,గ్రామభారతి రాష్ట్ర కమిటి సభ్యులు ఎల్లా భాస్కర్ వనపర్తి జిల్లా గ్రామభారతి అధ్యక్షులు బాలస్వామీ ,కార్యదర్శి రవి సాగర్ పాల్గొన్నారు.

# విద్యా వ్యవస్థను బలోపేతం చేయడమే ప్రభుత్వ లక్ష్యం

**– మంత్రి జూపల్లి కృష్ణారావు**



**కొల్లాపూర్, డిసెంబరు 15 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
విద్యా వ్యవస్థను అన్ని విధాలుగా అభివృద్ధి పరుస్తూ బలోపేతం చేయడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముందుకెళ్తున్నారని పర్యాటక, సాంస్కృతిక, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. శనివారం కొల్లాపూర్‌లోని సాంఘీక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో కామన్ డైట్ మెనూ ప్రారంభోత్సవ కార్యక్రమంలో మంత్రి జూపల్లి పాల్గొన్నారు. కామన్ డైట్ మెనూ ప్రారంభోత్సవానికి విచ్చేసిన మంత్రికి విద్యార్థులు, అధికారులు ఘనంగా స్వాగతం పలికారు. ప్రభుత్వం పెంచిన మెస్ చార్జీలకు అనుగుణంగా రూపొందించిన కొత్త డైట్ మెనూను మంత్రి ప్రారంభించారు. కామన్ డైట్ ప్రారంభోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమాలను మంత్రి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. మంత్రి జూపల్లి ప్రసంగం: విద్యా వ్యవస్థను పటిష్టపర్చడం ద్వారా విద్యార్థులకు చక్కటి భవిష్యత్తును అందించాలనే కృత నిశ్చయంతో ప్రభుత్వం ఉందన్నారు. బీఆర్ఎస్ హయాంలో రాష్ట్రంలో అస్తవ్యస్త, బాధ్యత రహిత, అవినీతి పరిపాలన వల్ల అప్పుల కుప్పగా మారిందని చెప్పారు. ఆర్థికంగా ఇబ్బందులు ఉన్నప్పటికీ డైట్ చార్జీలను గణనీయంగా పెంచి, నూతన డైట్ ప్రవేశ పెట్టామని తెలిపారు. విద్యార్థులకు సూచనలు: ప్రభుత్వం అమలు చేసే కార్యక్రమాలను పూర్తిస్థాయిలో వినియోగించుకుంటూ విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. విద్యార్థులకు చదువుతో పాటు సంస్కారం నేర్పించాలని ఉపాధ్యాయులకు సూచించారు.

# అంతర్జాతీయ సేవారత్న అవార్డు అందుకున్న నడి కూడ రఘునాథ్ యాదవ్

**-షాద్ నగర్ వాసి నడికూడ రఘునాథ్ యాదవ్**




**షాద్ నగర్,డిసెంబర్ 15(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
ఢిల్లీలో జరిగిన అంతర్జాతీయ స్థాయిలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించ తలపెట్టిన కార్యక్రమంలో బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షుడు నల్ల రాధాకృష్ణ చేతుల మీదుగా "అంతర్జాతీయ సేవారత్న" అవార్డును రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ కు చెందిన నడికూడ రఘునాథ్ యాదవ్-సతీ సమేతంగా తీసుకోవడం జరిగింది. ప్రతి రాష్ట్రం నుండి ఒక్కరిని ఎంపిక చేసే క్రమంలో ఈసారి తెలంగాణ రాష్ట్రం నుండి అఖిలభారత యాదవ మహాసభ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి నడికూడ రఘునాథ్ యాదవ్ కు దక్కడం జరిగింది. ఈ యొక్క ఎంపిక బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షుడు నల్ల రాధాకృష్ణ మరియు రాష్ట్ర అధ్యక్షుడు ఎంఎం గౌతం మరియు ఢిల్లీ రాష్ట్ర అధ్యక్షుడు మన్వీర్ సింగ్ పర్చల ఆధ్వర్యంలో నడికుడ రఘునాథ్ యాదవ్ సేవలను గుర్తించి ఈ అవార్డును అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షుడు నల్ల రాధాకృష్ణ మాట్లాడుతూ బహుజనులకు నిరంతరం సేవలందిస్తూ, నిరుపేదలకు,బీద విద్యార్తిని విద్యార్థులకు, స్వచ్ఛంద సేవా కార్యక్రమంలో ప్రతి ఒక్కరికి ఆదర్శవంతంగా మెలిగే విధంగా ఉన్నవారికి రాష్ట్ర మరియు జాతీయస్థాయిలో ప్రత్యేక గుర్తింపును, మా యొక్క బహుజన సాహిత్య అకాడమీ గుర్తించి వారికి అత్యున్నత స్థాయిలో ప్రతిష్టాత్మకంగా ఇచ్చే గౌరవప్రదమైన అవార్డుకు ఎంపిక చేసి వారి యొక్క సేవలను మున్ముందు మరెన్నో రకాలుగా విస్తరింప చేయడానికి,వారిని ప్రోత్సహించేందుకు ఇవ్వడమే ఈ యొక్క అవార్డు ముఖ్య ఉద్దేశమని అన్నారు. ఈ సందర్భంగా "అంతర్జాతీయ సేవారత్న అవార్డు " గ్రహీత నడికూడ రఘునాథ్ యాదవ్ మాట్లాడుతూ ఈరోజు నాకు దక్కిన గౌరవం,సమాజంలో ఉన్నటువంటి ఎంతో మంది ఎన్నో రకాలుగా ఇబ్బందులకు గురవుతున్నారని, వారికి నా వంతు సహాయంగా కొంత మాత్రమే ముందడుగు వేసిన క్రమంలో, ఇంతటి స్థాయిలో నాకు ఈ అవార్డు రావడం చాలా సంతోషంగా ఉంది, ఇకముందు కూడా మరెన్నో సామాజిక స్పృహ కలిగిన కార్యక్రమాలు చేస్తూ ప్రతి ఒక్కరికి ఆదర్శంగా నిలుస్తానని, నేను చేయబోయే స్వచ్ఛంద సేవ కార్యక్రమాలను మీ అందరి సమక్షంలో చేస్తానని అన్నారు..

# జనరిక్ ఔషధాలకు కేంద్రం ప్రోత్సాహం

ఖమ్మం, డిసెంబరు 15 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)
స్థానిక ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి పార్లమెంట్‌లో ప్రశ్నించినట్లు, జనరిక్ ఔషధాల విక్రయాల పెంపునకు కేంద్ర ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకుంటుందన్నదానిపై సమాధానం వెలువడింది. ఎంపీ మాట్లాడుతూ, "దీర్ఘకాలిక వ్యాధులకు సంబంధించిన బ్రాండెడ్ మందుల ధరలను నియంత్రించడంలో కేంద్రం సఫలీకృతులవుతుందా?" అని ప్రశ్నించారు. దీంటికి కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖల సహాయ మంత్రి అనుప్రియా పటేల్ లిఖిత పూర్వక సమాధానం ఇచ్చారు. పీఎంబిజెపి ప్రోగ్రామ్: కేంద్ర ప్రభుత్వం ప్రధాన మంత్రి భారతీయ జనౌషధి పరియోజన (పీఎంబిజెపి) పేరుతో నాణ్యమైన జనరిక్ ఔషధాలను అందరికీ అందుబాటు ధరల్లో ఉంచాలనే లక్ష్యంతో ఈ



ప్రోగ్రామ్ ప్రారంభించింది. ఈ ప్రోగ్రామ్ కింద దేశవ్యాప్తంగా 14,320 జన్ ఔషధి కేంద్రాలు నవంబర్ 30 నాటికి అందుబాటులోకి వచ్చాయని ఆమె తెలిపారు. 2,047 రకాల మందులు: "పీఎంబిజెపి కింద 2,047 రకాల మందులు, 300 సర్జికల్స్ పరికరాలు అందుబాటులో ఉన్నాయి," అని అనుప్రియా పటేల్ వివరించారు. "రెండువేల యాంటీ-కేన్సర్ ఔషధాలకు 42% వరకు ధరలు తగ్గించాం. ప్రజలకు ఇది భారీగా ప్రయోజనం అవుతోంది," అని తెలిపారు. ప్రయోజనాలు: "నేషనల్ హెల్త్ అథారిటీ, ఆరోగ్యం మరియు కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ, ఆయుష్మాన్ భారత్ ప్రధాన్ మంత్రి - జన్ ఆరోగ్య యోజన ద్వారా 36 కోట్ల మందికి మేలు జరిగేలా పనిచేస్తున్నాం," అని ఆమె పేర్కొన్నారు. "ఇది ప్రభుత్వ ప్రధాన పథకం," అని ఆమె వివరించారు.

## నేడు ప్రజావాణి రద్దు : కలెక్టర్ ఆదర్శ్ సురభి



వనపర్తి,15 డిసెంబర్ (నీలగిరి ఎక్స్ ప్రెస్):
జిల్లాలో గ్రూప్ 2 పరీక్షలు జరుగుచున్నందున డిసెంబర్ 16 న సోమవారం జరిగే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదివారం ప్రకటనలో తెలిపారు. అధికారులు అందరూ గ్రూప్ 2 పరీక్షల నిర్వహణలో నిమగ్నమై ఉన్నందున సోమవారం నాటి ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు తెలిపారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించి ఎవరు ఫిర్యాదులు తీసుకొని రావద్దనివారుతెలిపారు.

## మల్లు రవి ని కలిసిన వెల్దండ మండల అధ్యక్షులు మోతిలాల్ నాయక్



వెల్దండ, డిసెంబరు 15 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)
వెల్దండ మండల అభివృద్ధి లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ చేపట్టిన అభివృద్ధి మరియు సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి, కార్యకర్తలను చైతన్య పరుస్తూ, ప్రజలకు దిశా నిర్దేశం చేయాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మోతిలాల్ నాయక్ కోరారు. మోతిలాల్ నాయక్ మాట్లాడుతూ, "కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నాటి నుండి చేపట్టిన అభివృద్ధి మరియు సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి, కార్యకర్తలను చైతన్య పరుస్తూ, ప్రతి విషయాన్ని అర్థమయ్యే విధంగా ప్రజలకు దిశా నిర్దేశం చేయాలి," అని అన్నారు. వెల్దండ మండల అభివృద్ధి కోసం ప్రజా ప్రతినిధులను కలుస్తూ, మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. త్వరలో జరగనున్న పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయాలని, ప్రతి కార్యకర్త కాంగ్రెస్ పార్టీకార్యకర్తలను విస్మరించకుండా ముందుకు సాగాలని మోతిలాల్ నాయక్ వివరించారు. ఈ సందర్భంగా, నాగర్ కర్నూల్ పార్లమెంటరీ కాంగ్రెస్ పార్టీ ఎంపీ మల్లురవిని కలవడం జరిగింది. ఎంపీ మల్లురవి సానుకూలంగా స్పందిస్తూ, వెల్దండ అభివృద్ధికి సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో వెల్దండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మోతిలాల్ నాయక్, కిసాన్ సెల్ తాలూకా అధ్యక్షుడు పర్వత్ రెడ్డి, కాంగ్రెస్ సేవాదళ్ ఉపాధ్యక్షుడు కొయ్యల పుల్లయ్య, వెంకటేశ్వర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహ నిర్మాణానికి 25 వేల రూపాయల విరాళం

-బి జె వై ఎమ్ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి దొంతమోని నరేందర్ గౌడ్
-ప్రతి ఒక్కరూ అంబేద్కర్ ను ఆదర్శంగా తీసుకోవాలి



యాచారం డిసెంబర్ 15 (నీలగిరి ఎక్స్‌ప్రెస్ )
-యాచారం మండలం మాల్ గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేయబోయే అంబేద్కర్ విగ్రహ నిర్మాణానికి బి జె వై ఎమ్ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి దొంతమోని నరేందర్ గౌడ్ ఆదివారం రోజు అంబేద్కర్ కమిటీ సభ్యులకి 25 వేల రూపాయల విరాళం అందజేశారు.ఈ సందర్భంగా దొంతమోని నరేందర్ గౌడ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ అంబేద్కర్ ను ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు.అంబేద్కర్ ఆ స్థాయికి ఎదగడం కోసం ఎన్ని కష్టాలు ఎదుర్కొన్నారో వాటిని భావితరాలకు తెలియచేసే బాధ్యత తీసుకోని ఆయన బాటలో నడవడానికి కృషి చేయాలన్నారు.విగ్రహ ఏర్పాటులో తనను కూడా భాగస్వామ్యుడిని చేసినందుకు సంతోషం వ్యక్తం చేసారు.అనంతరం విగ్రహం ఏర్పాటు చేయడం కోసం కష్టపడుతున్న కమిటీ సభ్యులను అభినదించారు.విగ్రహ నిర్మాణానికి సహకారం కావాలని కోరగానే వెంటనే స్పందించి ఆర్థిక సహకారాలు అందించిన దొంతమోని నరేందర్ గౌడ్ కి అంబేద్కర్ నిర్మాణ కమిటీ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.ఈ యొక్క కార్యక్రమంలో అంబేద్కర్ నిర్మాణ కమిటీ అధ్యక్షులు మంద లింగం,ఉపాధ్యక్షులు చిన్నోళ్ల యాదయ్య,అంబేద్కర్ కమిటీ సభ్యులు చిన్నోళ్ల యాదయ్య,చిన్నోళ్ల జహంగీర్,గుడుగుంట్ల రమేష్,పోలే జంగయ్య,గడ్డమీద యాదయ్య,నల్లవెల్లి లక్ష్మయ్య,ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ సర్పంచ్ నాకిమోని జంగయ్య యాదవ్ 3వ వర్ధంతి



చారగొండ, డిసెంబరు 15 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)
చారగొండ మండల పరిధిలోని జూపల్లి గ్రామంలో మాజీ సర్పంచ్ నాకిమోని జంగయ్య యాదవ్ 3వ వర్ధంతి సందర్భంగా జూపల్లి గ్రామస్తులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆయన సేవలను స్మరించుకుంటూ నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కల్వకుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ SK ముస్తఫా (ముజ్జు బాయ్), వెంకటయ్య, జంగయ్య, సిరాజ్, గోపాల్, దేవేందర్, సాయిలు, సైదులు, కార్తిక్ యాదవ్, రాజు, మల్లికార్జున్, దశరథం, అంజి, రామస్వామి, తిరుపతి, శ్రీకాంత్, జాంగిర్, ఇదన్నయ్య, శేఖర్, కృష్ణయ్య, అంజి తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద విద్యార్థుల కోసం డైట్ చార్జీలు పెంచిన ప్రభుత్వం



కల్వకుర్తి, డిసెంబరు 15 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరుపేద విద్యార్థుల కోసం హాస్టల్ డైట్ చార్జీలను పెంచడం పట్ల కల్వకుర్తి పట్టణ పరిధిలో కాంగ్రెస్ పార్టీ బ్లాక్ అధ్యక్షుడు కాయితి విజయకుమార్ రెడ్డి స్పందించారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాల గురించి మాట్లాడుతూ, "నిరుపేద విద్యార్థులకు ఆశయ సాధనకై తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల దృష్టిలో ఉంచుకొని హాస్టల్ విద్యార్థులకు మెస్ ఛార్జీలను పెంచారు," అని తెలిపారు. "కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు అట్టడుగు వర్గాల నిరుపేద విద్యార్థులకు చేరాలని లక్ష్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేస్తూ ప్రగతి పథంలో ముందడుగు వేస్తున్నారు," అని కాయితి విజయకుమార్ రెడ్డి పేర్కొన్నారు. "ప్రజా సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రగతి పథంలో నడిపించాలని" ఆయన అభిప్రాయపడ్డారు.

## అంగరంగ వైభవంగా ఆంజనేయ స్వాముల ఇరుముడి కార్యక్రమం



యాచారం డిసెంబర్ 15నీలగిరి ఎక్ ప్రెస్ )
మాల్ పబ్బతి ఆంజనేయ స్వామి దేవాలయం వద్ద ఆంజనేయ స్వాములు ఇరుముడి కార్యక్రమం నిర్వహించడం జరిగింది .ఈ కార్యక్రమాన్ని ఎంతో భక్తి శ్రద్ధలతో ఆంజనేయ స్వామి మాల వేసిన స్వాముల అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. ఆంజనేయ స్వామి ఆశీస్సులతో గ్రామ ప్రజలు ఎల్లప్పుడూ సుఖ సంతోషాలతో ఉండాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మాల్ మజీ సర్పంచ్ పడకంటి కవిత శేఖర్ . ఈకార్యక్రమంలో గోపాల్ ,గిరి గాలయ్య మరియు ఆంజనేయ స్వామి భక్తులు, గ్రామ ప్రజలు పెద్ద తదితరులు పాల్గొన్నారు

## సంకల్ప సిద్ధి కోసం ప్రాణత్యాగం చేసిన ఏకైక వ్యక్తి పొట్టి శ్రీరాములు

-డాక్టర్ నిచ్చనమెట్ల మెట్ల రాజేంద్రప్రసాద్ గుప్త



పాలమూరు జిల్లా డిసెంబర్ 15 ( నీలగిరి ఎక్స్ ప్రెస్)
సంకల్ప సిద్ధి కోసం ప్రాణత్యాగం చేసిన ఏకైక వ్యక్తి పొట్టి శ్రీరాములు అని, ప్రజలకు మంచి చేసే వ్యక్తులను, చెడు చేసే నాయకులను ఎప్పుడూ గుర్తించుకోవాలని స్వచ్ఛంద సేవకుడు" సేవావిభూషన్" అవార్డు గ్రహీత డాక్టర్ నిచ్చనమెట్ల మెట్ల రాజేంద్రప్రసాద్ గుప్త రాష్ట్ర ప్రజలను తెలుగువారిని కోరారు . అమరజీవి పొట్టి శ్రీరాములు ఆత్మార్పణ దినం సందర్భంగా పాలమూరులోని పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సంధ్భంగా ఆయన మాట్లాడుతూ... పొట్టి శ్రీరాములు అమరజీవిగా ఖ్యాతి పొందారని, సంకల్ప సిద్ధి కోసం ప్రాణత్యాగం చేసిన ఏకైక వ్యక్తి పొట్టి శ్రీరాములు అని కొనియాడారు. ఆయన ఆత్మార్పణం భాషా ప్రయుక్త రాష్ట్రాల ఆవిర్భావానికి దోహదం చేసిందన్నారు.ఆయన ప్రాణ త్యాగం తర్వాత తెలుగు రాష్ట్రం ఏర్పడిందన్నారు.

## అన్ని దానాల కన్నా అన్న ప్రసాదం వితరణ గొప్పది

– శ్రీనివాస్ గుప్త




రంగారెడ్డి జిల్లా డిసెంబర్ 15 ( నిలగిరి ఎక్స్‌ప్రెస్)
బాలాపూర్ మండలంలోని జల్ పల్లి లో బాలపూర్ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అన్న ప్రసాదం వితరణ కార్యక్రమాన్ని అధ్యక్షులు నాళ్ళ శ్రీనివాస్ గుప్త ప్రారంభించారు. ఈ సంధ్భంగా ఆయన మాట్లాడుతూ...అన్న ప్రసాదం వితరణ కార్యక్రమాలు చేపట్టడం ద్వారా పుణ్య కలుగుతుందని అన్నారు అని దానాల కన్నా అన్న ప్రసాదం వితరణ గొప్పదని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఆర్యవైశ్య సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## చిన్నారి నిహారిని ఆశీర్వదించిన మాజీ ఎంపీపీ కేతిడి వీరారెడ్డి

చెన్నారావుపేట, 15డిసెంబర్, డిసెంబర్ 15నీలగిరి ఎక్ ప్రెస్ )
చెన్నారావుపేట మండలంలోని జల్లి గ్రామానికి చెందిన కుర్ర వెంకటేశ్వర్లు అలియాస్ (బాబు సార్) కుమారుడు క్రాంతి కుమార్ - శిరీష దంపతుల కుమార్తె నిహారి మొదటి పుట్టినరోజు నర్సంపేట పట్టణంలోని పద్మశాలి గార్డెన్లో జరిగింది. ఈ కార్యక్రమానికి మాజీ ఎంపీపీ కేతీడి వీరారెడ్డి హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కాటా శ్రీనివాస్, ఎండి సుభాన్, కుర్ర భాస్కర్, మెండే భద్రయ్య, బాణాల వెంకన్న, కుర్ర శ్రీనివాస్, బెల్లి అశోక్, తదితరులు పాల్గొన్నారు.

# తుర్కయాంజల్ మున్సిపాలిటీ లో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి





**ఇబ్రహీంపట్నం డిసెంబర్ 15 ( నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
తుర్కయాంజల్ మున్సిపాలిటీ 14, 24 వార్డు లలో పర్యటించి 2కోట్ల 91 లక్షల 30 వేల రూపాయల నిధులతో సీసీ రోడ్లు , అండర్ డ్రైనేజి పనులకు శంకుస్థాపనలు చేసి. మరియు నిర్మాణం పూర్తి అయిన సీసీ రోడ్లను ప్రారంభించిన ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి . అనంతరం వార్డులలోని వివిధ కాలనీ అసోసియేషన్ సభ్యులతో మమేకమై కాలనీలలోని సమస్యలను తెలుసుకొని వారి సమస్యలను తక్షణమే పూర్తి చేయాలని మున్సిపల్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈకార్యక్రమంలో తుర్కయాంజల్ మున్సిపల్ చైర్మన్ మల్ రెడ్డి అనురాధ రాం రెడ్డి, వైస్ చైర్మన్ గుండ్లపల్లి హరిత ధనరాజ్ గౌడ్ , 14,వార్డు కౌన్సిలర్ బొక్క రవీందర్ రెడ్డి,మున్సిపల్ కమీషనర్ అమరేందర్ రెడ్డి,వివిధ శాఖల అధికారులు,కాలనీల అసోసియేషన్ సభ్యులు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



## మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ కు ఘన సన్మానం





**కడ్తాల్ డిసెంబర్ 15,(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
కడ్తాల్ మండలం మక్తమాదారం గ్రామంలో , ఆమనగల్లు వ్యవసాయ కమిటీ చైర్ పర్సన్ గా యాట గీత నర్సింహా నియమితులైన సందర్భంగా ఆదివారం మక్త మధారం గ్రామ మాజీ సర్పంచి సులోచన సాయిలు, మాజీ ఎంపీటీసీ బండి మంజుల చంద్రమౌళి, మాజీ ఉప సర్పంచి బండి గణేష్, వివిధ పార్టీల ఆధ్వర్యంలో గ్రామ పంచాయితీ కార్యాలయం వద్ద సన్మాన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు, ప్రజలు శాలువ కప్పి సన్మానించారు. సొంత గ్రామానికి చెందిన యాట గీత నర్సింహా వ్యవసాయ కమిటీ చైర్ పర్సన్ ఎన్నికైన సందర్భంగా ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నరసింహగౌడ్, కిసాన్ సేల్ మండల అధ్యక్షులు బాలరాజ్, యువజన కాంగ్రెస్ నియోజవర్గ ఉపాధ్యక్షులు శాబుద్దీన్, మర్ల చెన్నయ్య,శేషుగారి నారాయణ, కృష్ణయ్య, జంగయ్య, గణేష్, ఎర్ర శ్రీను,యాదగిరి,మహేష్,యాదయ్య ,చంద్రయ్య,రాజేందర్,బోల్గం నరేష్ గౌడ్, రమేష్, నగేష్ ప్రభాకర్, బిక్షపతి, అడ్డేకార్ రమేశ్,సాయిలు, అంజయ్య, కన్నయ్య, యూసఫ్, నాసిరోద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

**చైర్ పర్సన్ కు ఘన సన్మానం**

**కడ్తాల్ :** ఆమనగల్లు నూతన మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ గా నియమితులైన యాట గీత నర్సింహా ముదిరాజ్ ను ఆదివారం మక్తమాధారం గ్రామంలో సీనియర్ జర్నలిస్ట్ రామకృష్ణ, ఆర్టీసీ డ్రైవర్ బండి శ్రీనివాస్ ఘనంగా సన్మానించారు. సొంత గ్రామానికి చెందిన యాట గీత నర్సింహా చైర్ పర్సన్ గా కావడం అభినందనీయమని అన్నారు.

## బిజెపి గెలుపే లక్ష్యంగా పని చేయాలి

– కౌన్సిలర్ చెక్కల లక్ష్మణ్



**ఆమనగల్లు, డిసెంబరు 15 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
రాబోయే మున్సిపాలిటీ ఎన్నికల్లో బిజెపి గెలుపే లక్ష్యంగా పనిచేయాలని 15వ వార్డు కౌన్సిలర్ చెక్కల లక్ష్మణ్ అన్నారు. ఆమనగల్లు మున్సిపాలిటీ 15వ వార్డు శక్తి కేంద్రం ఇంచార్జ్ మోక్తాల వెంకటయ్య, మున్సిపాలిటీ అధ్యక్షుడు శ్రీకాంత్ సింగ్ లతో కలిసి కౌన్సిలర్ లక్ష్మణ్ ఈరోజు 180 బూత్ కమిటీ నూతన అధ్యక్షుడిగా తల్లోజు శ్రీనివాస్, బూత్ సెక్రటరీగా బండమీది మహేష్, లాభర్తీ ప్రముఖ్ టిల్లు యాదవ్, మన్ కీ బాత్ ప్రముఖ్ గుండ్రాతి రమేష్, వాట్సాప్ గ్రూప్ ప్రముఖ్ కిట్టు యాదవ్, బూత్ లెవెల్ ఏజెంట్ ఎరుకలి కృష్ణయ్య లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారిని శాలువాతో సత్కరించి నియామక పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ముక్కరి వెంకటేష్, జెనిగలా గిరి యాదవ్, నాగిళ్ళ లక్ష్మణ్, వరికుప్పల రాజు, చాకలి యాదయ్య, వార్డ్ సభ్యులు తల్లోజు రవి, నాగిళ్ల జగన్, ముక్కెరి ప్రవీణ్, శ్రీకాంత్, పోలే రవితేజ, తల్లోజు నిఖిల్, నాగయ్య, ఉమేష్ తదితరులు పాల్గొన్నారు.

## పౌర్ణమి సందర్భంగా రామేశ్వరంలో అన్నదాన కార్యక్రమం



**షాద్ నగర్,15 డిసెంబర్ (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
రంగారెడ్డి జిల్లా షాద్నగర్ ఫరూక్నగర్ మండల్ శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానం రామేశ్వరంలో ప్రతినెల పౌర్ణమి సందర్భంగా అన్నదాన కార్యక్రమంలో భాగంగా దత్త పూర్ణిమ కు ప్రత్యేక పూజల అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ పూర్ణిమకు అన్నదాత ఎల్కుర్తి నారాయణ రామేశ్వరంలో ప్రతినెల పౌర్ణమి సందర్భంగా అన్నదాన కార్యక్రమం గత ఆరు సంవత్సరాలుగా నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు గందె సురేష్, సామాజిక వేత్త నీల రవీందర్, బెజవాడ యశ్వంత్ రాజ్, హన్మారి మురళి, పోల బాలరాజు, వీరేష్ ,అశోక్, నీల శ్రీ వర్ధన్, సాయి, స్వర్ణలత, వరలక్ష్మి, నరసమ్మ, లక్ష్మీదేవి, తదితర భక్తి బృందాలు పాల్గొన్నారు.

## దత్తాత్రేయ స్వామి ఆలయంలో శ్రీ ఉమామహేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం

పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్



**చౌదరిగూడ,15 డిసెంబర్, నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
చౌదరిగూడ మండల కేంద్రంలోని శ్రీ దత్తాత్రేయ స్వామి దేవాలయంలో ఆదివారం శ్రీ ఉమామహేశ్వర స్వామి కళ్యాణోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. శుక్లపక్షమి పౌర్ణమి రోజునశ్రీ ఉమామహేశ్వరుని ఆరాధిస్తే సకల శుభాలు కలుగుతాయని, ఎవరైతే తమ విశ్వదేవాన్ని కొలుస్తారో వారికి మనశ్శాంతి, ప్రశాంతత ఉంటుందని అభిప్రాయపడ్డారు. నేటితరం యువత హిందూ సంస్కృతి సంప్రదాయాలపై పూర్తిస్థాయిలో అవగాహన పెంచుకోవడంతో పాటు ఆధ్యాత్మిక చింతనను అలవర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకుడు వంకాయల నారాయణ రెడ్డి, హాఫీజ్, ఎం.ఎస్. నటరాజన్, లక్ష్మణ్ నాయక్, శ్రీధర్ రెడ్డి, నర్సింగరావు, జబ్బార్, రాజు నాయక్, పలువురు బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి సేవలో ఎమ్మెల్యే శంకర్



**షాద్ నగర్,15 డిసెంబర్ (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
షాద్ నగర్ పట్టణంలో మహా అద్భుతంగా జరుగుతున్న అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్లి గురు స్వామి శ్రీ గిరిషన్ నాయర్ ఆధ్వర్యంలో శ్రీ శివ మారుతి గీత అయ్యప్ప మందిరంలో జరుగుతున్న అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమం పాల్గొన్న కన్నె స్వాములు, గురుస్వాములు, అయ్యప్ప స్వాములు, అయ్యప్ప స్వామి మహా భక్తజన సందోహం

## భక్తిశ్రద్ధలతో అయ్యప్ప మాలదారుల ఇరుముడి పూజ మహోత్సవం...

-పాల్గొన్న శ్రీరాములు అందెల



**బడంగ్ పేట్,15 డిసెంబర్ (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ నాదర్గుల్ గ్రామంలోని శ్రీశ్రీశ్రీ అంగడి వీరభద్ర సన్నిధానం లో నిర్వహించినటువంటి ఇరుముడి పూజ మహోత్సవంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గ ఇంచార్జ్ అందెల శ్రీరాములు యాదవ్ పాల్గొని అయ్యప్ప స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీరాములు గారు మాట్లాడుతూ 41 రోజులు కఠోర దీక్షతో పూజలు నిర్వహించి శబరికి బయలుదేరుతున్న స్వాములకు ఆ అయ్యప్ప స్వామి వారి దయ, కృప ఉండాలని అందరూ కూడా క్షేమంగా వెళ్లి రావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్లు నిమ్మల సునీత శ్రీకాంత్ గౌడ్, గూడెపు ఇంద్రసేన, కార్పొరేషన్ బీజేవైఎం అధ్యక్షులు రాళ్లగూడెం రామకృష్ణారెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు నిమ్మల రవికాంత్ గౌడ్, యాతం వెంకటేష్, గడ్డం శ్రీకాంత్ మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## శ్రీ షిరిడి సాయి బాబా ఆలయానికి సందర్శించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్




**దేవరకొండ, డిసెంబరు 15 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
దేవరకొండ పట్టణ పరిధిలోని డిండి రోడ్డు పెట్రోల్ బంక్ వద్ద ఉన్న శ్రీ షిరిడి సాయి బాబా ఆలయానికి సందర్శించి, స్వామివారిని దర్శించుకుని, వేద పండితుల మంత్రోచ్చారణ నడుమ ప్రత్యేక పూజలు నిర్వహించారు దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్. ఈ సందర్భంగా ఆలయ కమ సభ్యులు ఎమ్మెల్యేను శాలువాతో సత్కరించారు. అనంతరం భారతీయ వ్యవసాయ పరిశోధన సంస్థ వారిచే "మిలియనీర్ ఆఫ్ ద ఇండియన్ అగ్రికల్చర్" అవార్డుకు ఎంపికైన లోకాసాని పద్మా రెడ్డిని ఎమ్మెల్యే శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహా, మాజీ మున్సిపల్ చైర్మన్ వడ్య దేవేందర్ నాయక్, సిపిఐ రాష్ట్ర నాయకులు పల్లా నర్సింహా రెడ్డి, మాజి ఎంపీపీలు భవాని పవన్ కుమార్, బిక్కు నాయక్, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ, మాజి ఎంపీటీసీ గడ్డం వెంకటయ్య, యువ నాయకులు అశోక్ గౌడ్, బాబు రామ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# పెళ్లి తర్వాత ఫస్ట్ సినిమాను అనౌన్స్ చేసిన మెగా కోడలు..

## సతీలీలావతిగా లావణ్య.. హీరో ఎవరంటే?



వైవిధ్యమైన పాత్రలతో కథానాయికగా తనకంటూ ఓ ప్రత్యేకమైన గుర్తింపు సంపాదించుకున్న హీరోయిన్ లావణ్య త్రిపాఠి. ఆమె ప్రధాన పాత్రలో తెరకెక్కనున్న సినిమా 'సతీ లీలావతి'. దుర్గాదేవి పిక్చర్స్, ట్రియో స్టూడియోస్ పతాకాల సంయుక్త నిర్మాణ సారథ్యంలో ప్రొడక్షన్ నెం.1గా ఈ సినిమా రూపొందనుంది. భీమిలీ కబడ్డీ జట్టు, ఎస్.ఎం.ఎస్(శివ మనసులో శృతి)తదితర విభిన్న చిత్రాల దర్శకుడు తాతినేని సత్య దర్శకత్వంలో నాగమోహన్ బాబు.ఎమ్, రాజేష్.టి ఈ చిత్రాన్ని నిర్మించనున్నారు. ఆదివారం (డిసెంబర్ 15),లావణ్య పుట్టినరోజు సందర్భంగా ఈ సినిమా టైటిల్‌ను అనౌన్స్ చేసిన చిత్ర యూనిట్, ఆమెకు జన్మదిన శుభాకాంక్షలను తెలియజేసింది. 'సతీ లీలావతి' చిత్రంతో మరోసారి డిఫరెంట్ రోల్, ఎగ్జయిటింగ్ కథాంశంతో మెప్పించటానికి లావణ్య త్రిపాఠి సిద్ధమయ్యారు. త్వరలోనే ఈ మూవీ షూటింగ్ ప్రారంభం కానుంది. మరిన్ని వివరాలను త్వరలోనే తెలియజేస్తామని నిర్మాతలు తెలిపారు. మిక్కీ జె.మేయర్ ఈ చిత్రానికి సంగీత సారథ్యం వహిస్తుండగా, బినేంద్ర మీనన్ సినిమాటోగ్రాఫర్‌గా వర్క్ చేస్తున్నారు. ఉదయ్ పొట్టిపాడు మాటలు అందిస్తుండగా.. కోసనం విఠల్ ఆర్ట్ డైరెక్టర్‌గా, సతీష్ సూర్య ఎడిటర్‌గా బాధ్యతలను నిర్వహిస్తున్నారు. కాగా సతీ లీలావతి సినిమా హీరో,ఇతర క్యాస్టింగ్స్ వివరాలను త్వరలోనే వెల్లడిస్తామన్నారు మేకర్స్.కాగా గతేడాది మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్‌తో కలిసి వైవాహిక బంధంలోకి అడుగుపెట్టింది లావణ్య. ఆ తర్వాత సుమారు ఏడాదిపాటు సినిమాలకు గ్యాప్ ఇచ్చింది. దీంతో లావణ్య సినిమాలకు గుడ్‌బై చెప్పేసిందంటూ కూడా నెట్టింట ప్రచారం జరిగింది. అయితే ఆదివారం తన పుట్టినరోజు సందర్భంగా కొత్త చిత్రాన్ని ప్రకటించి అందరినీ ఆశ్చర్య పరిచింది. కాగా ఈ సినిమాతో కొణిదెల లావణ్య త్రిపాఠి అని తొలిసారి టైటిల్ కార్డ్ ఉపయోగించడం విశేషం.




# విడుదల తేదీ ప్రకటించిన అనుష్క 'ఘాటి'.. రిలీజ్ ఎప్పుడంటే.?

అగ్ర కథానాయిక అనుష్క శెట్టి ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం ఘాటి . ఈ సినిమాకు వేదం, కంచె చిత్రాల దర్శకుడు జాగర్లమూడి కృష్ణ (క్రిష్) దర్శకత్వం వహిస్తున్నాడు. 4 ఏండ్ల నుంచి షూటింగ్ జరుపుకుంటున్న ఈ చిత్రం ఇటీవలే షూటింగ్ కంప్లీట్ చేసుకున్న విషయం తెలిసిందే. ఇప్పటికే అనుష్క పుట్టినరోజు సందర్భంగా ఆమెకి శుభాకాంక్షలు తెలుపుతూ ఫస్ట్ లుక్‌తో పాటు గ్లింప్స్ విడుదల చేయగా.. మంచి రెస్పాన్స్ దక్కించుకుంది. ఇదిలావుంటే తాజాగా మూవీ నుంచి విడుదల తేదీని ప్రకటించారు మేకర్స్. ఈ మూవీని సమ్మర్ కానుకగా ఏప్రిల్ 18న ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నట్లు చిత్రబృందం తెలిపింది. ఈ సందర్భంగా స్పెషల్ వీడియోను వదిలింది ఈ సినిమాలో అనుష్క ట్రైబల్ అమ్మాయి పాత్రలో కనిపించబోతున్నట్లు తెలుస్తుంది. భారతదేశంలోని కొండ లోయలలో నివసించే జీవితాల ఆధారంగా ఈ సినిమా రానుంది. ఇందులో అనుష్క ఒక బాధితురాలి నుంచి క్రిమినల్‌గా, అనంతరం లెజెండ్‌గా ఎలా మారింది తెలియాలంటే ఈ సినిమా చూడాల్సిందే అంటూ మేకర్స్ తెలిపారు. ఇక కొండపోలం వంటి భారీ డిజాస్టార్ తర్వాత క్రిష్ దర్శకత్వంలో ఈ సినిమా వస్తుండటంతో మూవీపై భారీ అంచనాలు ఉన్నాయి. ఇక ఈ సినిమాను యూవీ క్రియేషన్స్ బ్యానర్ తెరకెక్కిస్తుంది. ఈ సినిమాను తెలుగుతో పాటు తమిళం, హిందీ, కన్నడ, మలయాళం భాషల్లో విడుదల చేయనున్నట్లు చిత్రబృందం ప్రకటించింది.




# ప్రభాస్ సరసన మరాఠి ముద్దుగుమ్మ..

అర్జున్ రెడ్డి, యామిమల్ వంటి హిట్ చిత్రాలతో ఇండస్ట్రీలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నాడు డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా. ఈ రెండు సినిమాలకు సెపరేట్ ఫ్యాన్ బేస్ ఉన్న సంగతి తెలిసిందే. ఇప్పుడు పాన్ ఇండియా స్టార్ హీరో ప్రభాస్ తో ఓ ప్రాజెక్ట్ చేయనున్నారు. భారీ బడ్జెట్ తో పాన్ ఇండియా లెవల్లో రూపొందించనున్న ఈ చిత్రానికి స్పిరిట్ అనే టైటిల్ ఫిక్స్ చేసినట్లు ఇదివరకు చిత్రయూనిట్ ప్రకటించింది. ఇందులో ప్రభాస్ పవర్ ఫుల్ పోలీస్ ఆఫీసర్ పాత్రలో కనిపించనున్నాడు. ఇప్పటివరకు సందీప్ రెడ్డి తెరకెక్కించిన చిత్రాలకు ఈ సినిమా విభిన్నంగా ఉంటుందని ముందు నుంచి టాక్ నడుస్తుంది. త్వరలోనే ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ స్టార్ట్ కానుంది. ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ పనులు జరుగుతున్నట్లు సమాచారం. ఈ క్రమంలోనే స్పిరిట్ మూవీ గురించి నిత్యం ఏదోక న్యూస్ ఫిల్మ్ వర్గాల్లో చక్కర్లు కొడుతుంది. తాజాగా ఈ చిత్రం గురించి ఓ ఇంట్రెస్టింగ్ న్యూస్ వినిపిస్తుంది. స్పిరిట్ చిత్రంలో మరాఠి, బాలీవుడ్ ఇండస్ట్రీలో స్టార్ డమ్ అందుకున్న ఓ హీరోయిన్ నటించనుందట. ఈ అమ్మడుకు తెలుగులోనూ మంచి ఫాలోయింగ్ ఉంది. 2025లో షూటింగ్ ప్రారంభం కానున్న ఈ సినిమాకు నటీనటుస ఎంపిక జరుగుతుంది. నివేదికల ప్రకారం ఈ సినిమాలో కథానాయికగా మృణాల్ ఠాకూర్ ను ఎంపిక చేశారని ప్రచారం జరుగుతుంది. ఈ సినిమాలో కరీనా కపూర్, సైఫ్ అలీ ఖాన్ కీలకపాత్రలలో కనిపించనున్నారట. వీరిద్దరిది నెగిటివ్ రోల్స్ ఉంటాయని టాక్ వినిపిస్తుంది. ఇక ఇప్పుడు ఈ సినిమాకు హీరోయిన్ గా మృణాల్ ను ఎంపిక చేశారనే టాక్ నడుస్తుంది. అయితే ఈ విషయంపై ఇప్పటివరకు ఎలాంటి క్లారిటీ రాలేదు.



# 10 రోజుల్లో రూ.500 కోట్లు.. బాలీవుడ్‌లో బీభత్సం సృష్టిస్తున్న 'పుష్ప 2'

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ నటించిన క్రేజీ సీక్వెల్ పుష్ప 2 ది రూల్ బాక్సాఫీస్ రికార్డులను తిరగరాస్తుంది. ఈ సినిమా మొదటిరోజు నుంచే హిందీలో రికార్డులను నమోదు చేస్తున్న విషయం తెలిసిందే. మొదటిరోజే హిందీలో షారుఖ్ ఖాన్ జవాన్ పేరిటా ఉన్న రికార్డును బద్దలుకొట్టిన పుష్పరాజ్ ఆ తర్వాత వరుసగా మూడు రోజులు రికార్డు కలెక్షన్లు సాధించాడు. ఇప్పటివరకు హిందీలో ఏ సినిమాకు కూడా సాధ్యం కానీ ఒక్క రోజుల్లో(రూ.86 కోట్ల కలెక్షన్స్) రికార్డును తన ఖాతాలో వేసుకున్నాడు. అయితే తాజాగా ఈ చిత్రం మరో రికార్డును నమోదు చేసింది. కేవలం 10 రోజుల్లో బాలీవుడ్ బాక్సాఫీస్ వద్ద రూ.500 కోట్ల వసుళ్లను రాబట్టింది. ఈ విషయాన్ని చిత్రబృందం అధికారికంగా ప్రకటించింది.